BREAKING EDITION

బ్రేకింగ్ ఎడిషన్

Follow: @ANNTELUGU

# మహా పత్రిక

శనివారం, హైదరాబాద్ 08-01-2025

WWW.EPAPER.MAHAADAILY.COM

ANN తెలుగు


# రియాక్షన్స్

## లిక్కర్ స్కామ్ వల్లే కేజ్రీవాల్ ఓటమి- అన్నా హజారే



**మహా:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. అన్నా హజారే విలేకరులతో మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కామ్ అరవింద్ కేజ్రీవాల్ ఇమేజ్ ను పూర్తిగా దెబ్బతీసిందని చెప్పారు. ఆప్ కు తక్కువ ఓట్లు రావడానికి ఈ కుంభకోణమే కారణమని హజారే అన్నారు. రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థి ప్రవర్తన స్వచ్ఛంగా ఎలాంటి నింద లేకుండా ఎలా ఉండాలని తాను ఎల్లప్పుడూ నొక్కి చెబుతానని అన్నారు. ఇదే విషయాన్ని తాను కేజ్రీవాల్‌కు చెప్పానని, కానీ ఆయన వినలేదని విమర్శించారు. కేజ్రీవాల్ డబ్బు, అధికారంతో మునిగిపోయారని హజారే విమర్శించారు.

## ఇంకా బాగా కొట్టుకోండి.. ఇండియా కూటమిపై ఒమర్ అబ్దుల్లా ట్వీట్

**మహా:** జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ఒక మీమ్‌ను ఉపయోగిస్తూ ట్వీట్ చేశారు. ఆ మీమ్‌లో "మీలో మీరు కొట్టుకోండి'' అనే క్యాప్షన్ ఇచ్చారు. దీని ప్రకారం చూస్తే ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో కూటమి పార్టీల మధ్య వివాదాల కారణంగా ప్రజలు ప్రత్యామ్నాయ పార్టీ వైపు మొగ్గు చూపారని చెప్పకనే చెప్పినట్లు తెలుస్తోంది.



## కంగ్రాట్స్ రాహుల్.. కేటీఆర్ సెటైరికల్ ట్వీట్



**మహా:** ఢిల్లీ ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కంగ్రాట్స్ రాహుల్ అంటూ ట్వీట్ చేశారు. బీజేపీని మరోసారి కాంగ్రెస పార్టీ గెలిపించిందని విమర్శించారు.

## ఆప్ ను చీపిరితో ఊడ్చేశాం.. నెక్స్ట్ తెలంగాణే మా టార్గెట్

: బండి సంజయ్ వ్యాఖ్యలు

**మహా:** ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారన్నారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలనను ఢిల్లీ ప్రజలు కోరుకున్నారన్నారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు మాకు వద్దు అనుకున్నారన్నారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనన్నారు. మేధావి వర్గం అంతా బీజేపీకే ఓటు వేశారన్నారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం




## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డొచ్చింది.. ఎంపీ రఘునందన్ ఘాటు వ్యాఖ్యలు



**మహా:** ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేయకుండా.. కేవలం రాష్ట్ర పథకాలు అమలు చూస్తూ ఆప్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఎంపీ రఘునందన్ ఆరోపించారు. ఫలితంగా ఢిల్లీ ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలకు దూరం అయ్యారని, అందుకే ఆప్ కు బుద్ధిచెప్పి బిజెపిని గెలిపించారన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి గాడిద గుడ్డు వచ్చిందని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో కూడా బీఆర్ఎస్ కు గాడిద గుడ్డే వస్తుందని సెటైర్లు వేశారు. రాష్ట్రం

## బిజెపి గెలుపు కేటీఆర్ కు ఆనందంగా ఉంది : మంత్రి పొన్నం

ఢిల్లీ లో కాంగ్రెస్ ఓటమి కన్నా బీజేపీ గెలుపు కేటీఆర్ కి చాలా ఆనందం కలిగిస్తున్నట్టు ఉంది. లోలోపల చాలా సంతోషంగా ఉంటూ బీజేపీ కి మద్దతు గా నిలుస్తున్న కేటీఆర్ కేసుల మాఫీ కోసమే ఇదంతా చేస్తున్నాడు అని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. అధికారం లో ఉన్నపుడు బీజేపీ అండ దండ తో ఇష్టానుసారం దోచుకతిని అధికారం పోయాక కేసులు నుండి విముక్తి పొందాలని బీజేపీ భజన చేస్తున్నారు. దేశాన్ని ఏలుతాం అని పార్టీ పేరు మార్చుకున్న మీ పార్టీ ఢిల్లీ ఎన్నికల సమయం లో ఏడ పోయింది ?అని పొన్నం ప్రశ్నించారు



# ఢిల్లీ సీఎం అతడే

**అప్పుడు తండ్రి.. ఇప్పుడు కొడుకు..కేజ్రీవాల్ పై గెలవడంతో ఫస్ట్ ఛాయిస్**




**మహా:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి సంచలన విజయం సాధించింది. ప్రధాని నరేంద్రమోదీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈసారి ఢిల్లీ ఎన్నికలను తీసుకున్నారు. గతంలో ఎప్పుడూ ప్రధాని మోదీ ఢిల్లీ ఎన్నికలపై స్పెషల్ ఫోకస్ పెట్టలేదు. ఈసారి మాత్రం తన పంతం నెగ్గించుకోవాలనే పట్టుదలతో తీవ్రంగా శ్రమించారు. చివరకు ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా రావడంతో మూడు దశాబ్ధాల తర్వాత బీజేపీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించనుంది.

**అతడేనా..**

ఢిల్లీలో అధికారంలోకి రావడమే కాదు.. ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఈ ఎన్నికల్లో ఓడించడమే బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకే ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పోటీచేసిన న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేజ్ సాహిబ్ సింగ్‌ను పోటీకి నిలిపింది. ముఖ్యంగా జాట్ సామాజికవర్గానికి చెందిన ఆయనను సీఎం చేస్తారనే ప్రచారం ద్వారా ఆ సామాజికవర్గం ఓట్లను బీజేపీ ఎక్కువుగా ఆకర్షించింది. బిజెపి ఊహించినట్లుగా కేజ్రీవాల్‌పై ఆయన అధిక్యాన్ని కనబరుస్తున్నారు. దీంతో పర్వేజ్ గెలిచాడు.. ఆయనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని టాక్ వినబడుతోంది.

# ఢిల్లీ బీజేపీదే

## 27 ఏళ్ళ తర్వాత పవర్.. కేజ్రీవాల్ ఘోర ఓటమి




**ప్రభావం చూపిన మోదీ మ్యాజిక్**

**కేజ్రీవాల్ ఇంటికే**

**కొంపముంచిన లిక్కర్ స్కామ్**

**కేజ్రీవాల్ , సిసోడియా ఓటమి.. స్వల్ప తేడాతో బయటపడ్డ ఆతిశీ**

**కాంగ్రెస్ కు పెరిగిన ఓటింగ్ శాతం.. మూడోసారి సున్నా సీట్లు**

**సాయంత్రం బిజెపి కేంద్ర కార్యాలయంలో సంబురాలు**

**ఆధిక్యం - బిజెపి 48, ఆప్ -22**






> **కమలం దుమ్ము రేపింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ కోటలు బద్దలు కొట్టింది. దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల సరళి కన్పిస్తుండగా, మ్యాజిక్ ఫిగర్ కంటే ఎక్కువ స్థానాల్లో కమలదళం ఆధిక్యంలో కొనసాగుతోంది.**

**హైదరాబాద్, మహా:** కమలం దుమ్ము రేపింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ కోటలు బద్దలు కొట్టింది. దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల సరళి కన్పిస్తుండగా, మ్యాజిక్ ఫిగర్ కంటే ఎక్కువ స్థానాల్లో కమలదళం ఆధిక్యంలో కొనసాగుతోంది. దిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా, మ్యాజిక్ ఫిగర్ ను దాటేసి అత్యధిక మెజార్టీలో కనబరుస్తోంది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరిగింది. 60.42 శాతం ఓటింగ్ నమోదైంది. వెలువడ్డ వాటిలో మొదటి విజయాన్ని ఆప్ సొంతం చేసుకుంది. కోండ్లీ నియోజకవర్గ స్థానం నుంచి ఆప్ అభ్యర్థి కుల్‌దీప్ కుమార్ విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి ప్రియాంక గౌతమ్‌పై 6,293 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కానీ కేజ్రీవాల్ తో సహా ఆప్ హేమాహేమీలంతా మట్టి కరిచారు. మరోవైపు కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేజ్ కేంద్రమంత్రి అమిత్ షాను కలిశారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయి. 27 ఏళ్ల తరువాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలింది. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారు అని బిజెపి ఎంపీ డికె అరుణ అన్నారు.

- న్యూఢిల్లీలో కేజ్రీవాల్ ఓటమి
- కేజ్రీవాల్‌పై బీజేపీ అభ్యర్థి పర్వేశ వర్మ గెలుపు
- మనీష్ సిసోడియాపై బీజేపీ అభ్యర్థి తర్వీందర్‌సింగ్ విజయం
- షాకుర్‌బస్తీలో ఆప్ అభ్యర్థి సత్యేంద్ర జైన్ ఓటమి
- బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై సీఎం అతిశీ గెలుపు